# విద్యాభ్యాసంలో సాంకేతిక విప్లవం 'ల్యాబ్ ఆన్ వీల్స్' ప్రారంభం



**రామచంద్రపురం, జూన్ 16 ( ప్రభాత వార్త):** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన ల్యాబ్ ఆన్ వీల్స్ మొబైల్ వాహనాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం స్థానిక ఎస్ఎల్బీ మున్సిపల్ హైస్కూల్లో ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ( ఏ పి ఎస్ ఎస్ డి సి), ఇన్ఫోసిస్ స్ప్రింగ్‌బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల పిల్లలకు సైన్స్, రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్ వంటి ఆధునిక రంగాల్లో ప్రత్యక్ష శిక్షణ ఇవ్వడమే దీని లక్ష్యం అని ఆయన తెలిపారు.ఇప్పటికే రాష్ట్రంలో 20 వేల మందికి పైగా విద్యార్థులు దీని ద్వారా లబ్ధి పొందారని మంత్రి తెలిపారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జూన్ 16 నుండి ఆగస్టు 16 వరకు వాహనం అందుబాటులో ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఇన్ఫోసిస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## వాడపల్లి వాసునికి నిత్య కళ్యాణం, అష్టోత్తర పూజలు...

### అశేష సంఖ్యలో పాల్గొన్న భక్తులు..







**ఆత్రేయపురం, జూన్ 16 (ప్రభాత వార్త)** ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయం మంగళవారం వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగింది. ఏడువారాల నోము పూర్తి అయిన భక్తులు, అష్టోత్తర , నిత్యకళ్యాణం లలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.శ్రీ స్వామివారి నిత్య కళ్యాణం కంకణధారణ, మాధోపక్షాలన కన్యాదానం మధుపర్కప్రాశన, సూత్రధారణ, యజ్ఞోపవేతధారణ, తలంబ్రాలు, క్రతువును అర్చకులు కనుల పండువగా నిర్వహించారు. తొలుత అష్టోత్తర శతనామావళి, గోపూజ, బాల భోగం, నివేదన, తదితర కార్యక్రమాలు కనుల పండువగా జరిగాయి. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావులు భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మెడ్వే సంజీవి హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం




**కాకినాడ రూరల్, జూన్ 16 (ప్రభాతవార్త)**:కాకినాడలోని అత్యాధునిక వైద్య సదుపాయాలతో సేవలందిస్తున్న మెడ్వే సంజీవి హాస్పిటల్ వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేసి రోగిప్రాణాలు కాపాడారు. కర్ణాటక కు చెందిన అశోక్(28) అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో స్పృహ కోల్పోయి రాత్రి 10:30 గం" ఆసుపత్రిలో చేరారు. ఈ కేసును ఎమర్జెన్సీ విభాగంలో ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు ఫణిరాజ్, పల్మనాలజిస్ట్ కృష్ణ పృథ్వి, అనస్థీషియాలజిస్ట్ సందీప్, శ్రావణ్ సమన్వయంతో చికిత్స అందించి రోగిని ప్రాణాపాయం లేకుండా కాపాడారు. ప్రస్తుతం అశోక్ ఆరోగ్యంగా ఉండి కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. ఈ విజయవంతమైన చికిత్సలో సహకరించిన వైద్య బృందాన్ని సెంటర్ హెడ్ రాపాక దినేష్ , నర్సింగ్ సూపరింటెండెంట్ వినూత్న ప్రియ అభినందించారు. సెంటర్ హెడ్ రాపాక దినేష్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలకు 24ఌ7 అత్యవసర వైద్య సేవలు అందించడం జరుగుతుందని, అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలతో మెడ్వే సంజీవి హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో హాస్పిటల్ మీడియా కోఆర్డినేటర్ విజయ్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అనితకు, మహిళలకు అమర్నాథ్ క్షమాపణ చెప్పాలి టిడిపి మహిళలు డిమాండ్



**రాజమహేంద్రవరం సిటీ, జూన్ 16 (ప్రభాతవార్త)** మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు మహిళలను కించపరిచేలా ఉన్నాయని తెలుగు మహిళలు డిమాండ్ చేశారు. హోం మంత్రి అనిత పై అమర్నాథ్ చేసిన అనుచిత అవమానకర వ్యాఖ్యలను తెలుగు మహిళ నాయకురాలు తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక గోరక్షణ పేటలోని శ్రీకర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ తెలుగు మహిళా కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి రాజమహేంద్రవరం నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు కోసూరి తండ్రి ప్రియ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కప్పల వెలుగు కుమారి మాట్లాడారు. మహిళల పట్ల గౌరవం లేకుండా వ్యక్తిగత విమర్శలకు దిగటం వైసిపి నాయకుల సంస్కృతికి నిదర్శనమని విమర్శించారు. ఒక సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఎమ్మెల్యేగా తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలుగా రాష్ట్ర హోంమంత్రిగా మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అనిత ప్రజాసేవలో విశిష్ట పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఆమె వ్యక్తిగత అలంకరణ వస్త్రధారణ మేకప్ వంటి అంశాలపై ఆచరించడం మహిళలను అవమానించడమేనని అన్నారు. మహిళలను కించపరిచే భాషను ఉపయోగించే నాయకులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఉందని అన్నారు. అనంతరం తెలుగు మహిళలు కార్యకర్తలు గుడివాడ అమర్నాథ్ చిత్రపటాన్ని గుడ్లు చెప్పులతో కొట్టి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తురకల నిర్మల, తుళ్ళి పద్మ, లీలావతి, కర్ణం లక్ష్మీ నాయుడు, దొంగ నాగమణి, కానేటి కృపామని పుష్ప పాల్గొన్నారు.

## బాల్య విద్యా బలోపేతానికి ఐటీసీ-ప్రభుత్వ సంయుక్త కృషి

### అంగన్‌వాడీల అభివృద్ధితోనే చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు



**రామచంద్రపురం,జూన్ 16 ( ప్రభాత వార్త):** చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలే బలమైన వేదికలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.పట్టణ మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ మహిళా,శిశు సంక్షేమ శాఖ,ఐటీసీ (మిషన్ సునేహ్రా కల్),ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్‌వాడీ కేంద్రాల బలోపేత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 3 నుండి 6 ఏళ్ల లోపు చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక బాల్య సంరక్షణ,విద్య (ఈసిసిఈ) అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య లక్ష్యమన్నారు.విద్యా వ్యవస్థలో సంస్కరణలు తెచ్చి,మరింత బలోపేతం చేయడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రామచంద్రపురం నియోజకవర్గంలోని 105 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేయడం హర్షణీయమన్నారు.?ఐటీసీ ప్రతినిధులు వీరస్వామి (వైస్ ప్రెసిడెంట్- హెచ్ ఆర్ ), కేఎన్ రావు (వైస్ ప్రెసిడెంట్-టెక్నాలజీ) మాట్లాడుతూ..అంగన్‌వాడీ కార్యకర్తలకు,ఐసీడీఎస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, ప్లే కిట్లు, ప్రీ-స్కూల్ బోధనా సామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు,సమాజ భాగస్వామ్యంతో పిల్లలను ఆత్మవిశ్వాసంతో ప్రాథమిక పాఠశాలలకు సిద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు.?అనంతరం లబ్ధిదారులకు ఐటీసీ కిట్లను పంపిణీ చేశారు.ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించి నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ ప్రతినిధి ఎస్.ఆర్.గణపతి సుబ్రమణియన్,కూటమి నేతలు వాసంశెట్టి సత్యం,పోలిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డంపు యార్డులను తలపిస్తున్న సిసి రోడ్లు

### పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం ఊరంతా చెత్తకుప్పల దర్శనం







**రంపచోడవరం జూన్ 16 ప్రభాతవార్త.** పోలవరం జిల్లా ప్రధాన పరిపాలన కేంద్రంగా ఉన్న రంపచోడవరం లో ఎటు చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. 11 మండలాలతో ఏర్పాటు అయినా పోలవరం జిల్లా లో నిత్యము అనేక పనులకై వందల సంఖ్యలో ఇక్కడి కలెక్టరేట్ కు ఐటీడీఏకు ఆదివాసులు వచ్చి పోతుంటారు. అయితే జిల్లా కేంద్రానికి వచ్చిన వారికి ముక్కులు అదిరిపోయే కంపు కొడుతుంది. మేజర్ పంచాయతీ గా ఉన్న రంపచోడవరం పంచాయతీ భవనం చుట్టూ కూడా చెత్త పేరుకుపోయి ఉంటే అక్కడే ఉండే సిబ్బంది కనీసం అటువైపు చూడకపోవడం విశేషం. చనిపోయిన కుక్క మృతదేహం గత వారం రోజులుగా ఉన్న పంచాయతీ నుండి పట్టించుకున్న నాధుడే లేకుండా పోయాడు. శానిటేషన్ అనే పదాన్ని పంచాయతీ డిక్షనరీ నుంచి తీసివేసినట్లుగా కనిపిస్తోంది. జిల్లా పంచాయతీ అధికారి మండల పరిషత్ అధికారి పంచాయతీ ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి వంటి అనేకమంది అధికారులు జిల్లా కేంద్రంలో ఉన్నప్పటికీ పంచాయతీలో శానిటేషన్ గురించి పట్టించుకునేందుకు ఎవరికీ ఖాళీ లేని పరిస్థితి కనపడుతుంది. ఇదే పరిస్థితి మరికొంత కాలం కొనసాగితే ఇక్కడ ప్రజలకు అంటురోగాలు తగులుకొనే పరిస్థితి ఏర్పడుతుందని గ్రామంలోని ప్రజలు వాపోతున్నారు. రంపచోడవరం లో దోమలు విపరీతంగా ఉన్నాయి. చెత్త పెరిగిపోవటం వల్ల డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉంది. స్థానికంగా సరైన డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్ల ప్రతి వీధిలో ఏదో ఒక ప్రాంతంలో చెత్తని పడవేస్తున్నారు. సీతంశెట్టి నగర్ ఎర్రం రెడ్డి నగర్ సాయి నగర్ రెడ్డి పేట ఎస్టి కాలనీ ఇలా గ్రామంలోని ఏ వీధికి వెళ్ళినా చెత్తకుప్పలు ప్రత్యక్షమవుతున్నాయి. గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న డ్రైనేజీకై గోతులు తీయడం వల్ల వాటి నిండా మురిగకి నీరు చేరిపోయింది. ప్రస్తుతం అవన్నీ దోమల ఉత్పత్తి కేంద్రాలుగా తయారయ్యాయి. ఇక్కడే ఉన్నా ఉన్నతాధికారులు ఒకసారి రంపచోడవరం శానిటేషన్ పై దృష్టి సారించి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాల్సి ఉంది

## కేజీబీవీ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్





**రంపచోడవరం,జూన్,16 : ప్రభాతవార్త.** పోలవరం జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలలోనీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కేజీబీవీ (కస్తూరిబా ) బాలికల ఆశ్రమ పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాలలోని ఎంతమంది విద్యార్థులు జాయిన్ అయింది ఇప్పటివరకు ఎంతమంది విద్యార్థులు ఉన్నది పాఠశాలలోని విద్యార్థుల హాజరు, భోజన నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను, స్టాక్ రూమును కలెక్టర్ తనిఖీ చేశారు. తరగతి గదులు, వంటశాల, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ విద్యార్థినులతో నేరుగా మాట్లాడి విద్య,ఆరోగ్యం, వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వెంటనే పాఠశాల సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. గత ఏడాది పిల్లలందరూ స్కూలుకు వచ్చారా లేదా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో కలెక్టర్ స్వయంగా ప్లేట్ తీసుకుని విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత,రుచి,పరిశుభ్రత గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యంగా,పోషక విలువలతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. విద్యార్థులకు రన్నింగ్ వాటర్ ఎప్పటికప్పుడు వేడివేడి ఆహార పదార్థాలు తయారుచేసి అందించాలని ఆయన అన్నారు. విద్యార్థులందరికీ పుస్తకాలు,బట్టలు తదితర విద్య సామాగ్రి విద్యార్థులకు అందినది లేనిది ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి .శ్రీరామ్ మూర్తి,డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి.సరిత,మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల సరఫరాకు ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ కీలకం

### జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్




**అమలాపురం కలెక్టరేట్ జూన్ 16 ప్రభాతవార్త** రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల్లో ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో జాయింట్ కలెక్టర్ వై.ఖోం నైడియా దేవితో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి ఎరువుల డీలర్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సార్వా--2025 ఈ-పంట నమోదు ఆధారంగా యూరియా, డీఏపీ విక్రయాల కోసం అమలు చేయనున్న కొత్త విధానంపై ఎరువుల డీలర్లకు అవగాహన కల్పించారు. రైతులకు ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్‌ను ప్రభుత్వం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా ఎరువుల నిల్వలు, పంపిణీ వివరాలు, రైతుల కొనుగోలు సమాచారం రియల్ టైమ్‌లో నమోదు అవుతాయని చెప్పారు. దీంతో ఎరువుల సరఫరా వ్యవస్థలో పారదర్శకత పెరిగి, రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందే అవకాశం ఉంటుందని వివరించారు. సార్వా--2025 ఈ-పంట నమోదు ఆధారంగా సాగు చేసిన రైతుల వివరాలను రైతు సేవా కేంద్రాల ఆర్ఎస్కే అధికారులు పరిశీలించి ఆమోదించాలని సూచించారు. ఆమోదించిన రైతుల వివరాలు ఏపీఎఐఎంఎస్ 2.0 పోర్టల్‌లో నమోదు చేయబడతాయని, ఈ ప్రక్రియపై రైతులు, డీలర్లకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆర్ఎస్కే పరిధిలోని రైతులు ఏ డీలర్ల వద్ద ఎరువులు కొనుగోలు చేస్తున్నారో ఆ వివరాలను సంబంధిత లాగిన్‌లలో మ్యాపింగ్ చేయాలని తెలిపారు. తద్వారా సంబంధిత డీలర్ల లాగిన్‌లలో రైతుల వివరాలు అందుబాటులోకి వచ్చి, ఎరువుల పంపిణీ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. డీలర్ల వద్ద ఉన్న వాస్తవ ఎరువుల నిల్వలు (గ్రౌండ్ స్టాక్) ఏపీఎఐఎంఎస్ మరియు ఐఎఫ్‌ఎమ్స్ పోర్టల్‌లలో నమోదైన నిల్వలతో తప్పనిసరిగా సరిపోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిల్వల నమోదులో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎరువుల డీలర్లు యాప్ వినియోగంపై పూర్తి అవగాహన పెంపొందించుకొని రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని, ఎరువుల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రామారావు, జిల్లా సహకార అధికారి ఎ. రాధాకృష్ణరావు, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు మండల వ్యవసాయ అధికారులు సహాయ రిజిస్ట్రార్, రిటైల్ ఎరువుల డీలర్లు, పీఏసీఎస్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాంధానీ చీర కొనుగోలు చేసిన సినీనటులు గౌతమ్ రాజు




**యు.కొత్తపల్లి, జూన్ 16 (ప్రభాతవార్త) :** ఉప్పాడ జాంధానీ చేనేత కళా నైపుణ్యం ప్రపంచ ప్రసిద్ధి చెందిందని ప్రముఖ సినీ నటులు గౌతమ్ రాజు కొనియాడారు. మంగళవారం ఆయన కొత్తపల్లిలో పర్యటించారు. ఉప్పాడ లో ఉన్న గంగాధర హ్యాండ్లూమ్స్ చేనేత దుకాణంలో జాంధానీ చీరలు కొనుగోలు చేసారు. గంగాధర్ హ్యాండ్లూమ్స్ యజమాని ఆదిమూలం గంగాధర రావు చీరను ఆయనకు అందజేసారు. ఈ సందర్భంగా గౌతమ్ రాజు మాట్లాడుతూ చేనేత పట్టు చీరల తయారీతో మగువల మనస్సులో చెరగని ముద్ర వేసిందని, దీని కారణంగానే ఉప్పాడ కొత్తపల్లి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. నాణ్యత గల జాంధానీ చీరలు తయారీతోనే ఈ గుర్తింపు సాధ్యమైందన్నారు.

## నిద్రమత్తులో మేడ మీద నుండి పడి వ్యక్తి మృతి



**శంఖవరం జూన్ 16 ప్రభాతవార్త** మండల కేంద్రం శంఖవరంలో నిద్రమత్తులో మేడ మీద నుండి క్రింద పడిపోయి వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక పల్లపు వీధికి చెందిన కుర్రే రామ చక్రదొర (34) సోమవారం రాత్రి అతని ఇంటి మేడపై పడుకున్నాడు. ఇంతలో అర్ధరాత్రి 1.30 గంటల (తెల్లవారితే మంగళవారం) సమయంలో గాఢనిద్రలో ఉన్న చక్రదొర ఒక్కసారిగా వర్షం రావడంతో ఇంటిలోనికి వెళ్ళే హడావిడిలో పై డాబా నుండి క్రిందికి పడిపోయి మృతి చెందాడు. అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ ఘటన వేకువ జామున జీవనోపాధికై పనికి వెళ్ళే సమయానికి గాని స్థానికులు గాని, కుటుంబ సభ్యులు గాని గుర్తించలేకపోయారు. చక్రదొర తాపీ మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుర్రే రామ చక్రదొరకు వివాహం కాగా, భార్య ప్రస్తుతం గర్భిణీ గా ఉంది. చక్రదొర జనసేన పార్టీలో జన సైనికునిగా చురుకుగా ఉంటూ పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసేవాడు. చక్రదొర కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు సానా సతీష్ దంపతులు...



**ఆత్రేయపురం, జూన్ 16 (ప్రభాత వార్త)**రెండవ సారి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన సానా సతీష్ బాబు దంపతులు కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామివారి దర్శనం చేయించి వేద ఆశీర్వచనం అందించగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు శ్రీ స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. సానా సతీష్ సతీమణి ఏడు వారాల నోము పూర్తయిన సందర్భంగా మొక్కు తీర్చుకోవడంతో నేడు దంపతులిద్దరూ అష్టోత్తర నామార్చన పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. . ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, సానా సతీష్ మీడియాతో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని అలాగే ఏదైతే ఎమ్మెల్యే సత్యానందరావు కేంద్ర పథకం అయిన ప్రసాదం స్కీమ్ కోసం కృషి చేస్తున్నారో, దాని కోసం నా వంతు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు సతీష్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, ఆకుల రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, తెలుగు యువత అధ్యక్షులు వెచ్చా అనిల్ కుమార్, ఏపుగంటి వెంకటేశ్,జుజ్జువరపు హరిబాబు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రామభద్రరాజు, నాగిరెడ్డి సత్యనారాయణ, తోట రజిని, కాయల జగన్నాథం, సలాది నాగేశ్వరరావు, పెండెం వెంకన్న, పాలింగి రవిచంద్ర, మండపాక సత్తిబాబు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## గోతులతో పశువులకు ప్రాణ సంకటం

**మారేడుమిల్లి జూన్ 16 ప్రభాతవార్త.** గిరిజన గ్రామాల్లో వివిధ పనుల కారణంగా తీస్తున్న గోతులు పశువుల పాలిట ప్రాణ సంకటంగా మారుతున్నాయి. సెప్టిక్ ట్యాంకుల కోసం భార్య బూతులు తీస్తున్నారు వీటిపై కనీస రక్షణ చర్యలు ఏర్పడు చేయకుండా రోజుల తరబడి అలాగే వదిలేస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి మారేడుమిల్లిలోని సోమిరెడ్డి పాలెం లో తీసిన ఐదు అడుగుల గోతులో ఆవు పడిపోయింది ఇది ప్రాణాపాయ స్థితిలో ఉండడంతో స్థానికులు గమనించి రక్షణ చర్యలు చేపట్టారు. ఇటీవల మండలంలోని తవ్వి వదిలేసిన గోతిలో గేదెలు పడిపోయి ప్రాణాపాయస్థితి చేరుకోవడంతోపాటు మేకలు మృతి చెందిన సంఘటన లేకపోలేదు గ్రామాల్లో తవ్వి వదిలేసిన గోతులను తక్షణమే పూచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

## బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించండి

**మారేడుమిల్లి జోన్ 16. ప్రభాతవార్త.** మారేడుమిల్లి మండలంలోని పాఠశాలలను పున ప్రారంభించడంతో బడి ఈడు పిల్లలందరినీ విధిగా పాఠశాలల్లో చేర్పించాలని గుర్తుడు ఎస్సై ఎన్ రాజ్కోటి పిలుపునిచ్చారు. గుర్తుడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కానివాడ పంచాయతీ పలు గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో అనారోగ్య పరిస్థితులను నెలకొనే ప్రమాదం ఉందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని వాటి అక్రమ రవాణాకు సహకరించడం ద్వారా కేసుల్లో ఇరుక్కోవద్దని ఎదురుపలికారు సైబర్ నారాలతో జాగ్రత్తగా ఉండాలని రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

## అప్పనరముని లంక 1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలు...



**సఖినేటిపల్లి జూన్ 16,ప్రభాత వార్త:** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అప్పనరముని లంక 1 లో ఆరోగ్య మందిర్ ప్రతి రోజూ ఓపీడీ సేవలు అందుబాటులో ఉన్నాయి. బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుంది. చిన్న ఆరోగ్య సమస్యలకు కూడా అక్కడే చికిత్స అందిస్తారు. ఆరోగ్య మందిర్‌లో 14 రకాల టెస్టులు 101 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవలన్నీ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మమత, విమల, ఏ ఎన్ ఎం లు సేవలు అందించారు.

## జూన్ 18న జూనియర్ కళాశాల ప్రాంగణంలో విజయోత్సవ కార్యక్రమం.

### -కలెక్టర్ కె దినేష్ కుమార్



**రంపచోడవరం జూన్ 16 ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని జూన్ 18, 2026న రంపచోడవరం జూనియర్ కళాశాల మైదానంలో ప్రత్యేక విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచడం జరుగుతోందని వెల్లడించారు. ఈ వేడుకల్ని పురస్కరించుకుని వివిధ శాఖల సేవలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి విజయగాథలను కూడా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు , లబ్ధిదారులు సమక్షంలో కార్యక్రమం నిర్వహించు కోవడం జరుగుతోందని తెలిపారు.జూనియర్ కళాశాల ప్రాంగణంలో జూన్ 18న జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పొందాలని కలెక్టర్ కోరారు.

## చేపల చెరువుల వివాదంపై జిల్లా ఫెసరీస్ అధికారి విచారణ..



**ప్రత్తిపాడు, జూన్ 16 ( ప్రభాతవార్త)** మండలంలోని గజ్జనపూడి గ్రామ కమ్యూనిటీ హాల్ లో మంగళవారం చేపల చెరువుల వివాదంపై జిల్లా ఫెసరీస్ అధికారి వి. కృష్ణారావు క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. గజ్జనపూడి, శరభవరం గ్రామాల పరిధిలో సుమారు 84 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చేపల చెరువులపై గత 30 ఏళ్లుగా ఓమ్మంగి గంగాభవాని మత్స్యకార సొసైటీ ఆధ్వర్యంలో చేపల వేట సాగుతోంది.అయితే, తమ గ్రామాల పరిధిలోని ఈ చేపల చెరువులను ఓమ్మంగి మత్స్యకార సొసైటీ నుంచి తొలగించి, స్థానికంగా ఉంటున్న తమకే కేటాయించాలంటూ గజ్జనపూడి, శరభవరం గ్రామాలకు చెందిన దళిత మత్స్యకారులు పాలిక డేవిడ్ రాజు నేతృత్వంలో ఇటీవల కాకినాడ కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదుపై స్పందించిన జిల్లా ఫెసరీస్ అధికారి వి. కృష్ణారావు మంగళవారం గజ్జనపూడి గ్రామాన్ని సందర్శించి, స్థానిక మత్స్యకారులు, గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ వివాదానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ విచారణ కార్యక్రమంలో ఏలేశ్వరం మత్స్యశాఖ అధికారి బి. రాజేంద్ర రావు, విలేజ్ అసిస్టెంట్ పవన్ కుమార్ స్థానిక మత్స్యకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేపు ఆలయ నూతన శిఖర ముహూర్తం



**కె గంగవరం, జూన్ 16, (ప్రభాతవార్త):** గంగవరం మండలం గంగవరం గ్రామం దేవత అయినటువంటి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నూతన శిఖర నిర్మాణ పనులు ప్రారంభించుటకు నిర్ణయించినట్లు ఆలయ కమిటీ వారు తెలియజేశారు. ఈనెల 18 గురువారం ఉదయం గం 11.11 నిమిషాలకు ఈ కార్యక్రమం పేద పండితుల తో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి శిఖర నిర్మాణ అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావలసిందిగా ఆలయ కమిటీ వారు అందర్నీ ఆహ్వానించినట్లు తెలిపారు.

## కల్కిని పరామర్శించిన సినీనటులు గౌతమ్ రాజు



**యు.కొత్తపల్లి, జూన్ 16 (ప్రభాతవార్త) :** పలు సినీ చిత్రాల్లో నటించి సినీ పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకున్న కొత్తపల్లి మండలం వాకతిప్పకు చెందిన వర్ధమాన నటుడు పేరూరి కల్కి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కల్కిని సినీ నటులు గౌతమ్ రాజు మంగళవారం పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పూర్తిగా కోలుకునే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

# మాజీ మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యలు సిగ్గుచేటు..

### -మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు..పి.గన్నవరంలో నిరసన వ్యక్తం చేసిన తెలుగు మహిళలు..




**పి.గన్నవరం ( అంబాజీపేట), జూన్ 16, (ప్రభాతవార్త):** భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళలకు ఎంతో పవిత్రమైన స్థానం ఉందని, మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తమ నాయకుల ద్వారా మహిళలను కించపరుస్తూ మాట్లాడించడం సిగ్గుచేటని పి.గన్నవరం నియోజవర్గ తెలుగు మహిళలు నిరసన వ్యక్తం చేశారు. పి.గన్నవరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల శాఖ అధ్యక్షురాలు పి. ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం మంగళవారం చేపట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మద్దుల అను రాజేశ్వరి, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు అంబటి భూలక్ష్మి, మట్టపర్తి బాలభారతి, చిట్టుగుళ్ళ దుర్గావతి లు మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రిగా పనిచేస్తున్న ఒక దళిత మహిళను ఆమె పనితీరును కాకుండా మేకప్ ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు చిగ్గుచేటన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక ఇలా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. ఒక మహిళ ఆత్మవిశ్వాసంతో అందంగా కనిపిస్తే వైసిపి నాయకులు భరించలేకపోతున్నారని, మీ ఇంట్లో ఆడవాళ్లు మేకప్ లేకుండా జుట్టు విరబూచుకుని పిచ్చివాళ్ళలా తిరుగుతున్నారాని ప్రశ్నించారు. మహిళలను గౌరవించని ఏ రాజకీయ పార్టీ మనుగడ సాగించలేదని, హోంమంత్రి అనితపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే మరోసారి మహిళల ఆగ్రహానికి వైసిపి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం మాజీ మంత్రి అమర్నాథ్ చిత్రపటంను చెప్పులు,కోడిగుడ్లతో కొట్టారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో అమర్నాథ్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే మూడేళ్ల క్రితం వైసీపీ కిరాతకుల చేతిలో సజీవ దహనమైన అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మోకా ఆనందసాగర్, దాసరి వీర వెంకట సత్యనారాయణ,నాయకులు డొక్కా నాథ్ బాబు,మద్దాల సుబ్బారావు, గుమ్మడి నాగమణి, మొల్లేటి శ్రీనివాస్,బోనం బాబు, చుట్టుగుల్ల కిషోర్, పులపర్తి సుజాత,గూడాల ఫణి,రవణం రాము, పడాల వెంకటేశ్వరరావు, సేరు శ్రీను, పితాని కేశవ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి ఏసీ, కూలర్ బహుకరించిన ఉమామహేశ్వరరావు



**కె గంగవరం, జూన్ 16, (ప్రభాతవార్త):** కె గంగవరం మండలం పాత కోట గ్రామ శ్రీ లోపాముద్ర సమేత అగస్తేశ్వర స్వామి వారి ఆలయానికి గ్రామానికి చెందిన వద్దాది ఉమామహేశ్వరరావు కుటుంబ సభ్యులు స్వామివారికి ఏసి (వాయు శీతలికరణి), అమ్మవారికి కూలర్ బహుకరించినట్లు కార్యనిర్వహణ అధికారి జె భీమశంకర్ రావు తెలియజేశారు. సుమారు రూ. 60000 విలువగల పరికరాలను అందించినందుకు గాను వద్దాది ఉమామహేశ్వరరావు కుటుంబ సభ్యులకు, భక్తులు,ఆలయ కమిటీ వారు, గ్రామస్తులు, యువత, ఈవో జె భీమ శంకర్రావు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీడీవో మూర్తికి సత్కారం



**సీతానగరం, జూన్ 16, (ప్రభాతవార్త) :** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తూ, రాయవరం ఎంపీడీవోగా పదోన్నతిపై బదిలీ అయిన కె.వి.ఎస్.ఎస్.ఎస్.మూర్తిని మంగళవారం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ అధికారులు ఘనంగా సత్కరించారు. అలాగే ఇటీవల పదోన్నతి పొందిన పలువురు పంచాయతీ అభివృద్ధి అధికారులను కూడా ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.భారతి, డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి.రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు



**ముమ్మిడివరం జులై16(ప్రభాత వార్త )** నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసేందుకు వివిధ పథకాలు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు ముమ్మిడివరంలోని డివిఎల్ఎఫ్ కన్వెన్షన్ హాల్లో జరిగిన సుపరిపాలనకు. రెండేళ్లు విజయోత్సవ సభలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ భావితరాల కు ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ తున్నారు. వైసీపీ పాలనలో వ్యవస్థను అస్తవ్యస్తంగా చేసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దారిలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఆర్థిక రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంతో ముందుకు సాగుతున్నాయి అన్నారు. మరో ప్రక్క పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు సాగుతున్నారు అన్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి లబ్ది అందిస్తున్నారు అన్నారు. నూతన పరిశ్రమలు స్థాపన ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కొత్తగా మంజూరు చేయవలసిన త్వరలోనే మంజూరు చేయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టి రెండేళ్లలో జరిగిన సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు కూటమి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో రెండేళ్లలో రూ.1680 కోట్లతో అభివృద్ధి సంక్షేమ అమలు చేశామన్నారు. రూ 480 కోట్లతో అభివృద్ధి పనులు రూ.1180 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేసిన రోడ్లను రూ.107 కోట్లతో రోడ్లు నిర్మాణం,9 కోట్లతో విలేజ్ హెల్త్ క్లినిక్ల నిర్మాణం ముమ్మిడివరం నగర పంచాయతీకి రూ.161 కోట్లతో మంచినీటి పథకం వంటి పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. 2.37 కోట్లతో ముమ్మిడివరం, చొల్లంగిపేట గురుకుల పాఠశాలకు మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. రూ రెండు కోట్లతో వివిధ పాఠశాల మౌలిక వసతులు సమకూర్చయమన్నారు. రూ 5 కోట్లతో విద్యుత్ సౌకర్యం మెరుగుపరచడం జరిగిందన్నారు.రూ 3.66 కోట్లతో పుష్కర పనులు చేపట్టామన్నారు మురమళ్ళ వీరేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణానికి నాలుగు కోట్లు, పళ్ల వారి పాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి కోటి రూపాయలు, ఇంజరంలో పరదేశమ్మ ఆలయ నిర్మాణానికిరూ 60 లక్షలు మంజూరు చేయించమన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు సుంకర పావని, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరరావు, సాగిరాజు సూరిబాబు రాజు,చెల్లి అశోక్, గొల కోటి దొరబాబు, తాడి నరసింహారావు పొద్దోకు నారాయణ రావు, ఓగూరు భాగ్యశ్రీ, గుద్దటి జమ్మి, గొలకోటి వెంకటరెడ్డి, టేకుమూడి లక్ష్మణరావు అడబాల సతీష్ కుమార్ కాకర్లపూడి రాజేష్ సాకా సీతాదేవి నడింపల్లి సుబ్బరాజు మందాల గంగ సూర్యనారాయణ, దొమ్మేటి రమణ కుమార్,ఆకాశం శ్రీనివాస్ దాట్ల బాబు చెల్లి సురేష్, మద్దింశెట్టి పురుషోత్తం, వాడ్రేవు వీరబాబు, చిక్కాల అంజిబాబు, కట్టా సత్తిబాబు, బొక్క రుక్మిణి, లతోపాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రాంతి



**కె గంగవరం, జూన్ 16, (ప్రభాత వార్త):** కె గంగవరం మండలం సుందరపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన జి క్రాంతి యోగాంధ్ర 2026 జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందినట్లు ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ తెలిపారు. అమరావతిలో ఈనెల 20వ తేదీన జరగబోయే యోగాంధ్రా వ్యాసరచన పోటీల్లో క్రాంతి ఎంపికైనట్లు ఆయన తెలియజేశారు. ఇందుకుగాను క్రాంతిని ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ తో పాటు పి.వి బ్రహ్మానందం, వ్యాయామ

## కూటమి ప్రజా రంజక పాలనలో అన్ని వర్గాలకు మేలు

### - రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీషా దేవి



**కూనవరం, జూన్ 16, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ విధి విధానాలు, ప్రజా రంజక పాలనతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, రంపచోడవరం శాసనసభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్, మిరియాల శిరీషా దేవి అన్నారు. పోలవరం జిల్లా కూనవరం మండలంలో కరక గూడెం, పొట్లాయిగూడెం గ్రామాలలో మంగళవారం రోజున పర్యటించారు. ఈ సందర్భంగా పొట్లాయిగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ స్థూపాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రచ్చబండ సమావేశాలలోని చర్చకు వచ్చిన పలు సమస్యలను ఆమె సానుకూలంగా స్పందించి, కొన్ని సమస్యలను అక్కడికక్కడనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మండలంలో ప్రజలకు ఏ సమస్య ఎదురైనా మండల పార్టీ అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షుల ద్వారా నాకు తెలియజేస్తే సమస్యను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానని ఆమె అన్నారు. ఆమె పర్యటనలో పలు గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన వారు తెలుగుదేశం పార్టీలో చేరడంతో వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అలాగే టేకుబాక గ్రామంలో పర్యటించి అక్కడ స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే పర్యటనలో మండల తెలుగుదేశం అధ్యక్షులు యడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చలకాని ఉమ, క్లస్టర్ ఇంచార్జి మోసం రాము, కో క్లస్టర్ ఇంచార్జి ఎస్.కె రసూల్, మడకం చిన్న, చింతం రమేష్, సత్యనారాయణ, శ్రీమంతుల సతీష్, ఇంటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతే వ్యక్తి ఎదుగుదలకి ప్రమాణం

### గుళ్ళపల్లి ప్రభాకర ఫణిరాజా...



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్16,ప్రభాతవార్త.** శ్రీకోనసీమ వేద శాస్త్ర సన్మాన సభా, అమలాపురం ఆధ్వర్యంలో కోనసీమ శంకర మఠంలో జరిగిన కార్యక్రమంలో నిజాయితి పని యెడల నిబద్ధతే వారిని ఉన్నత స్థితికి తీసుకువెళ్తుందని అధ్యక్షులు గుళ్ళపల్లి ప్రభాకర ఫణిరాజా అభిప్రాయపడ్డారు. ఇటీవలే తహసీల్దార్ గా పదోన్నతి పొందిన కోనసీమ వేద శాస్త్ర సన్మాన సభా కార్యవర్గ సభ్యుడు శిష్టా నాగ వెంకట సత్య భాస్కర్ ని,ఎంపిడివోగా పదోన్నతి పొందిన జొన్నలగడ్డ లక్ష్మీనారాయణ దీక్షితులు ని,బివిసి కాలేజ్ ప్రొఫెసర్, ఎఎస్ఎన్ మహిళా కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యులు, యేడిది సుబ్రహ్మణ్య శర్మ మెడికల్ ఇమేజింగ్ సిస్టమ్స్ లో డాక్టరేట్ అందుకున్న సందర్భంగా శ్రీ కోనసీమ వేద శాస్త్ర సన్మాన సభా కార్యవర్గం సన్మానించడం జరిగింది.ఫణిరాజా అధ్యక్షోపన్యాసం ఈసన్మాన గ్రహీతలు ముగ్గురు కూడా వారి పని యందు నిబద్ధత, నిజాయితి మరియు కార్యదీక్ష కలవారని కొనియాడారు. అందుకనే వారు విజయపథంలో ఉన్నారని వారిని ఆశీర్వదిస్తూ అభినందించారు.మంచి ఆధ్యాత్మిక భావాలు కలిగి సభా అధ్యక్షుడిగా ఆనందిస్తూ ఆశీర్వదిస్తున్నాను అన్నారు.సభాకార్యదర్శి గుళ్ళపల్లి వెంకట్రామ్ మాట్లాడుతూ వీరు ముగ్గురికి వేద సభతో ఉన్న అనుబంధాన్ని తెలియచేస్తూ వారిని అభినందించారు.ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకెళ్ళ వెంకట నారాయణ మూర్తి ముఖ్య అతిధిగా పాల్గొని వీరు ముగ్గురు సనాతన ధర్మానికి కట్టుబడి వారి వారి వృత్తి ధర్మాన్ని చక్కగా నిర్వర్తిస్తూఇతరులకు ఆదర్శప్రాయం గా నిలుస్తారని అన్నారు.ఇదే విధంగా పరీక్షలలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైనవారిని కూడా అభినందించి ప్రోత్సాహించాలి అన్నారు.సమాజంలో బ్రాహ్మణులు ధర్మానికి ప్రతీక అంటూ బ్రాహ్మణుల ఉన్నతికి ముఖ్యంగా దిగువ మధ్య తరగతి వారికి అందరూ చేయూతనివ్వాలని బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా డైరెక్టర్ గా నేను చేయగలిగిన ప్రయత్నాలు నేను తప్పక చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో డా. బులుసు వ్యాఘ్రేశ్వరుడు, కాండూరి సూర్యనారాయణ, గొర్తి పవన్, కృష్ణారావు, హిందూ ధర్మ రక్షణ సమితి జనరల్ సెక్రటరీ గాదె శ్రీనివాస్, శ్రీమతి యేడిది రాధాదేవి, భానుమూర్తి, తురగా రాంబాబు, పుల్లెల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో టూరిస్ట్ డెస్టినేషన్ యోగాంధ్ర కార్యక్రమం



**జగ్గంపేట (సామర్లకోట) జూన్ 16 (ప్రభాతవార్త)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర 2026 కార్యక్రమంలో భాగంగా, పర్యాటక శాఖ, జిల్లా పరిపాలన, ఆయుష్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం పంచారామ క్షేత్రాలలో ఒకటైన సామర్లకోట శ్రీ చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో "టూరిస్ట్ డెస్టినేషన్ యోగాంధ్ర" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుమారు 840 మంది యోగా సాధకులు, విద్యార్థులు, భక్తులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) వివివిఎస్ లక్ష్మణరావు, పెద్దాపురం ఆర్డీవో పి. కృష్ణమూర్తి, సామర్లకోట మున్సిపల్ కమిషనర్, దేవస్థానం ఈఓ, నిమ్మకాయల రంగానాగ్ స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులు, ఆయుష్ శాఖ అధికారులు మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించి, శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత మరియు ఆధ్యాత్మిక వికాసానికి యోగా ఒక ఉత్తమ సాధనమని పేర్కొన్నారు. యోగ ప్రోటోకాల్‌ను ప్రముఖ యోగా గురువులు చిట్టూరి చిట్టిబాబు మరియు లక్ష్మణ కుమారస్వామి నాయకత్వంలో నిర్వహించారు. మొత్తం 15 మంది యోగా గురువులు, శిక్షకులు పాల్గొని యోగాసనాలు, ప్రాణాయామం మరియు ఇతర యోగా అంశాలను సమర్థవంతంగా నిర్వహించి పాల్గొన్న వారికి మార్గనిర్దేశం చేశారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించి, పాల్గొన్న వారిలో ఆధ్యాత్మిక చైతన్యం మరియు మానసిక ప్రశాంతతను పెంపొందించారు.తూర్పు చాళుక్యుల కాలం నాటి అద్భుత శిల్పకళకు ప్రతీకగా నిలిచిన శ్రీ చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయం పంచారామ క్షేత్రాలలో ఒకటిగా విశిష్టమైన చారిత్రక, సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని కలిగి ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం ద్వారా యోగా, ఆధ్యాత్మికత మరియు పర్యాటక రంగాల సమన్వయాన్ని ప్రజలకు చాటిచెప్పినట్లు పేర్కొన్నారు.కార్యక్రమ నిర్వహణలో పర్యాటక శాఖ, జిల్లా పరిపాలన, ఆయుష్ శాఖ, దేవాదాయ శాఖ, దేవస్థాన అధికారులు, స్థానిక పరిపాలనా యంత్రాంగం, యోగా గురువులు, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఆరోగ్యం విషయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి

### -రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్



**కాజులూరు, జూన్ 16 (ప్రభాత వార్త):** మహిళలు ఆరోగ్య పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచించారు. మంగళవారం కాకినాడ జిల్లా కాజులూరు మండలం తిప్పరాజుపాలెం గ్రామంలో మంత్రి సుభాష్ పుట్టినరోజును పురస్కరించుకుని ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఫౌండేషన్ సౌజన్యంతో,కాకినాడ రోటరీ క్లబ్ అధ్యక్షులు తాడాల బుజ్జి ఆధ్వర్యంలో,స్థానిక యువకుడు అమలకంటి వెంకట మహేష్ పర్యవేక్షణలో శిబిరం ఏర్పాటైంది.?ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సుభాష్ జ్యోతి ప్రజ్వలన చేసి వ్యాక్సినేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ.. మహిళల్లో వచ్చే సర్వైకల్ క్యాన్సర్‌పై ముందస్తు అవగాహన,వ్యాక్సినేషన్ ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు.ఉచిత వైద్య శిబిరానికి గ్రామానికి చెందిన మహిళల నుంచి విశేష స్పందన లభించింది.?కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ యాళ్ల ఆంజనేయ వరప్రసాద్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనాల శ్రీను, జనసేన గ్రామ అధ్యక్షుడు చీకట్ల హరిబాబు, సొసైటీ చైర్మన్ కొల్లు వెంకటేశ్వరరావు, నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, యాళ్ల లక్షబాబు, చోడిశెట్టి మురళీకృష్ణ, ఇంటి వీరబాబు, ఆనాల చంటియ్య, దూబా గంగరాజు, ఆనాల విష్ణుమూర్తి, కొండమూరి వినయ్,జెక్కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అందని ద్రాక్షగా 108 అంబులెన్సు సేవలు

### -దూరమవ్వడంతో ఆటోల్లోనే పయనం - మండల కేంద్రానికి మార్చాలని ప్రజల డిమాండ్




**కాజులూరు, జూన్ 15(ప్రభాత వార్త)** రోగులకు అత్యవసర సేవాలాందించాల్సిన 108 సేవలు ప్రజలకు దూరంగా మారాయి. అందుబాటులో ఉండాల్సిన అంబులెన్సు అత్యవసర సేవలకు ఆమడ దూరమౌతుంది. వివరాల్లోకి వెళితే కాజులూరు మండల పరిధిలో 26 గ్రామాలు ఉన్నాయి. ఐతే ఈ మండలానికి సంబంధించి గతంలో గొల్లపాలెంలో 108 సేవలు అందుబాటులో ఉండేవి. మండల కేంద్రమైన కాజులూరు నుండి కూడా కొంతకాలం 108 సేవలు కొనసాగాయి. ఐతే కొన్ని నెలలుగా ఈ 108 అంబులెన్సు సేవల్ని దుగ్గుదూరు గ్రామానికి మార్చారు. దీంతో అంబులెన్సు అత్యవసర సేవలు కొన్ని గ్రామాలకే పరిమితమౌతున్నాయని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొల్లపాలెం పీహెచ్ సీ పరిధిలోని గ్రామాలకు పూర్తిగా దూరమవ్వడంతో పాటు, కరప మండలంలోని కొన్ని గ్రామాలకు సైతం 108 అత్యవసర సేవలు అందని ద్రాక్షగానే మారుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. కాజులూరు, దుగ్గుదూరు గ్రామాల మధ్య వంతెన సైతం ప్రమాదకరంగా మారడంతో అటునుండి రాత్రి పూట 108 ప్రయాణం ఆందోళణ కలిగిస్తుందని వాపోతున్నారు. కొన్ని గ్రామాల్లో సకాలంలో అంబులెన్సు అందుబాటులోకి రాకపోవడంతో ఆటోల్లోనే ఆసుపత్రికి పరుగులు తీయాల్సి వస్తుంది. కనీసం మండల కేంద్రమైన కాజులూరులోనైనా 108 అంబులెన్సుని అందుబాటులో ఉంచితే అటు దుగ్గుదూరు పీహెచ్సీ పరిధిలోని గ్రామాలతో పాటు ఇటు గొల్లపాలెం పీహెచ్ పరిధిలోని గ్రామాల ప్రజలకు వైద్య సేవలందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాజులూరులో 108ని ఉంచితే ఒక ప్రక్క తాళ్లరేవు, మరొక ప్రక్క కరప మండల గ్రామాలకు సైతం అత్యవసర వైద్య సేవలు అందే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ గ్రామాల ప్రజలకు అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని సామాన్యులు కోరుతున్నారు.

## మూలారెడ్డి క్రికెట్ టోర్నమెంట్ విజేత ఎం అర్ పాలెం.



**అనపర్తి జూన్ 16 ( ప్రభాతవార్త )** శ్రీ రామారెడ్డి బాయ్స్ హైస్కూల్ లో నల్లమిల్లి మూలారెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ ఎమ్ ఆర్ పాలెం క్రికెట్ టీమ్ కి 50 వేలు నగదు, ట్రోఫీని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందించారు.అలాగే రన్నర్ అనపర్తి మెయిన్ టీమ్ కి 25వేలు నగదు, ట్రోఫీని ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం,అనపర్తి మండలం,అనపర్తి టౌన్ కూటమి నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పీహెచ్సీకి వెళ్లడానికి సూచిక లేక ఇబ్బంది

**మారేడుమిల్లి జూన్ 16 ప్రభాతవార్త.** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారిలో కనీసం బోర్డు కూడా లేకపోవడంతో రోగులు ప్రజలు అవస్థలు పడుతున్నారు బోదులూరు వెళ్లే ప్రధాన రహదారి నుంచి సిమెంట్ రోడ్డు ఉంది అలాగే మారేడుమిల్లి చింతూరు అంతర్రాష్ట్ర రహదారి నుంచి కాఫీ క్వార్టర్లు మీదుగా వెళ్లడానికి మరో సిమెంట్ రోడ్డు నిర్మించారు అయితే ఈ ప్రదేశంలో కనీసం బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో కొత్తగా వచ్చేవారు దారి తెలియక తికమక పడుతున్నారు దారి తెలియని వారు చుట్టూ తిరిగి వెళ్లడం వల్ల ఇబ్బంది పడుతున్నారు సంబంధిత అధికారులు స్పందించి బోర్డు ఏర్పాటు చేయించాలని కోరుతున్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సీతానగరం, జూన్ 16, (ప్రభాతవార్త) :** మండలంలోని మునికూడలి గ్రామంలో బుధవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎన్.శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. పలు అభివృద్ధి, మౌలిక సదుపాయల కల్పనలో భాగంగా ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రామంలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps